# స్త్రీలు ఆభరణములను ధరించుటకు గల శాస్త్రము

## పీఠిక

దేవతలుకూడా ఆభరణాలతో అలంకృతులైనప్పుడు ఇక మనుష్యుల గురించి ఏమి చెప్పవచ్చును ? స్త్రీలకు ఆభరణాలంటే వారి రూపము, లావణ్యము మరియు నమ్రతను తెలియచేస్తూ కొన్ని వేల సంవత్సరాల నుండి వారసత్వంగా వస్తున్న అమూల్యమైన సంస్కృతి పరంపర. ఆభరణాలు కేవలము స్త్రీలకు శోభను లేదా సుఖాన్నిచ్చే వస్తువులుగా కాకుండా అవి వారికి ఈశ్వరుని చైతన్యము ఇచ్చేటువంటి మరియు వారిలోని దైవత్వమును జాగృతపరిచేటువంటి ఒక మహత్తరమైన వస్తువులు. దీనినే ఈ లఘుగ్రంథములో శాస్త్రోక్తముగా వివరించుట జరిగింది. ప్రస్తుతం కలియుగంలో వివిధ రకాలుగా, వివిధ ప్రమాణ ములలో అందరికీ చెడుశక్తుల వల్ల ఇబ్బంది ఉంది. సామాన్య భూతములు, చెడుశక్తులుగా మారిన పూర్వీకుల ఇబ్బందుల నుండి రక్షణనిచ్చే ఆభరణాలు ఏవిధముగా అమూల్యమైన పాత్రను పోషిస్తున్నాయో ఈ లఘుగ్రంథములో ఇవ్వబడినది.

సాధకులలో ప్రకటమయ్యే బలమైన చెడుశక్తులు సాధకులు ధరించినటువంటి ఆభరణాల పై ముందు ఆక్రమణ చేయాలనుకుంటాయి. దీనినుండే ఆభరణములకున్న మహాత్వము తెలుస్తుంది. ఆభరణాలకు అప్పుడప్పుడు విభూతిని రాసి ధరించడం ఎంత శ్రేయస్కరమో ఒక సాధకురాలు చేసిన సూక్ష్మ ప్రయోగముతో తెలుస్తుంది. దీని నుండి ఆభరణముల శుద్ధి యొక్క ప్రాముఖ్యత కూడా తెలుస్తుంది. స్త్రీల వివిధ ఆభరణములు, వాటి ప్రాముఖ్యత మరియు వాటిని ధరించి చేసిన ప్రయోగ ముల గురించిన విషయములు సరిపడా చోటు లేక పోవడం వలన వేరొక గ్రంథములో ఇవ్వడం జరిగినది.

ఈ లఘుగ్రంథము ద్వారా ఆభరణముల ప్రాముఖ్యతను తెలుసుకొని చైతన్యయుక్తమైన హిందూ ధర్మ ప్రాముఖ్యత అందరికీ తెలియాలని శ్రీ గురుచరణములకు ప్రార్థన. **– సంకలనకర్త**

# అనుక్రమణిక


1. స్త్రీలు ఆభరణాలను ధరించే ప్రాముఖ్యత మరియు లాభములు 10
2. ఎక్కువ భావనాప్రధాన్యముగల స్త్రీలు ఎటువంటి ఆభరణాలను ధరించవలెను? 21
3. విధవలు ఆభరణాలను ఎందుకు ధరించకూడదు ? 24
4. ఆభరణాలను ధరించే - ధరించనటువంటి స్త్రీ 25
5. చెడుశక్తి ఇబ్బంది లేని మరియు చెడుశక్తుల ఇబ్బందులున్న స్త్రీలపై ఆభరణాల వలన జరిగే పరిణామములు 26
6. ఆభరణాలను ధరించేదాని గురించి చేసిన సూక్ష్మ ప్రయోగములు 38
7. ఆభరణాలను ధరించే సందర్భములో కొన్ని వ్యవహారిక సూచనలు 66
8. ఆభరణాల ఆవశ్యకత ఎవరికి ఉండదు ? 67